

# కారు జోరు.. ప్రచార హోరు

## ఎన్నికల వేళ అప్రమత్తంగా ఉండండి



చెక్ పోస్టును తనిఖీ చేస్తున్న బ్రజేశ్ కుమార్

కూసుమంచి, నవంబర్ 20: ఎన్నికలు సమీపిస్తున్న వేళ డబ్బు, మద్యం అక్రమంగా రవాణా అవుతాయని, మరో 9 రోజుల్లో ఎన్నికలు ఉన్నందున ప్రతి చెక్ పోస్టు వద్ద అప్రమత్తంగా ఉండాలని విధుల్లో ఎక్కడా అలసత్వం లేకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఎన్నికల పోలీస్ ఆఫీసర్ బ్రజేశ్ కుమార్ అన్నారు. కూసుమంచి పోలీస్ స్టేషన్, పోలింగ్ కేంద్రాలను, సూర్యాపేట–ఖమ్మం రహదారిపై నాయకన్‌గూడెం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్టు వద్ద తగిన భద్రతతోపాటు 24 గంటలు నిఘా ఉంచాలని ఆదేశించారు. ఆయన వెంట సీఐ కంది జితేందర్‌రెడ్డి, ఎస్సై రమేశ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లాకు పతకాలు

ఖమ్మం సిటీ, నవంబర్ 20: రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు పతకాల పంట పండించారు. హైదరాబాద్‌లో జరిగిన చాంపియన్ షిప్ టోర్నీలో సబ్ జూనియర్, సీనియర్ పోటీల్లో రాణించి బంగారు, రజత పతకాలతో పాటు జిల్లా టీం చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో 49 కేజీల కేటగిరిలో అభిరామ్ (సిల్వర్), 67 కేజీల విభాగంలో జూనియర్, యూత్ విభాగాల్లో హరీష్, (సిల్వర్), సూర్య (గోల్డ్), 71 కేజీల కేటగిరిలో అనూష (గోల్డ్), కావేరి (సిల్వర్), 73 కేజీల కేటగిరిలో శరత్‌చంద్ర (బ్రౌంజ్), 76 కేజీల విభాగంలో సాహితి (గోల్డ్), 87 కేజీల కేటగిరిలో జూనియర్, సీనియర్ విభాగాల్లో కలిపి రోషిణి (గోల్డ్), 102 కేజీల విభాగంలో భార్గవ్‌నాయుడు (గోల్డ్), 109 కేజీల కేటగిరిలో రాజేష్ (సిల్వర్) పతకాలు సాధించి ఖమ్మం జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేశారు. క్రీడాకారులందరినీ జిల్లా యువజన, క్రీడల అధికారి సునీల్‌రెడ్డి, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్యదర్శి ఎం శివగణేష్‌కుమార్, కోచ్ వినోద్‌కుమార్, పలువురు ప్రముఖులు అభినందించారు.

## విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

### సమీక్షా సమావేశంలో కలెక్టర్ వీపీ గౌతమ్



ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్, తుషార్ కాంత మహంతి

మామిళ్లగూడెం, నవంబర్ 20: నోడల్ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణ పై నోడల్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన పూర్తి చేయాలన్నారు.

### అదనపు బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ చెకప్ ప్రారంభం

జిల్లాకు చేరిన అదనపు బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ చెకప్ ప్రక్రియను జిల్లా పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపడుతుండగా, ఖమ్మం, వైరా నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకుడు తుషార్ కాంత మహంతి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్‌తో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతూ ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉండడంతో, ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలకు మూడేసి చొప్పున, సత్తుపల్లి నియోజకవర్గానికి రెండు చొప్పున బ్యాలెట్ యూనిట్లు అవసరం కానున్నాయన్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో నియోజకవర్గ స్థాయిలో చేపట్టే కమిషనింగ్‌కి రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరవ్వాలన్నారు. హోమ్ ఓటింగ్‌కు నమోదు చేసుకున్న 1564 మందికి సోమవారం నుంచి ఓటింగ్ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. సజావుగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలని వారు తెలిపారు.

## ఎంపీ నామా దంపతుల ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపీ నామా దంపతులు

ఖమ్మం, నవంబర్ 20: కార్తీక సోమవారం సందర్భంగా ఖమ్మం గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో బీఆర్‌ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు – చిన్నమ్మ దంపతులు, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం సిబ్బంది, అర్చకులు ఆలయ మర్యాదలతో వారికి ఘన స్వాగతం పలికి, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. నామా వెంట స్థానిక కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు తదితరులు ఉన్నారు.

### పల్లెపల్లెనా జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

### అడుగడుగునా ప్రజల నీరాజనాలు

తిరుమలాయపాలెం, నవంబర్ 20: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలుస్తూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కందాళ ఉపేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. తిరుమలాయపాలెంలో కందాళ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మండలంలో మేకలతండా పంచాయతీ శివారు కుక్కల తండాలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ శ్రీను, సూర్య పాల్గొన్నారు.



తిరుమలాయపాలెం : ప్రచారం చేస్తున్న విజయమ్మ



కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కందాళ



ఖమ్మం రూరల్ : ప్రచారం నిర్వహిస్తున్న దీప్తి



తిరుమలాయపాలెం : కందాళ యూత్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న యువకులు

### కందాళ విజయమ్మ ఇంటింటా ప్రచారం

తిరుమలాయపాలెం, నవంబర్ 20: మండలంలోని తాళ్లచెరువు, తిరుమలాయపాలెంలో సోమవారం కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ, కుమార్తె దీప్తి రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కందాళ ఉపేందర్‌రెడ్డి నాలుగున్నర ఏళ్లుగా చేపట్టిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకునేందుకు కారు గుర్తుకు ఓటు వేసి కందాళ ఉపేందర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నాయకులు జోగుపర్తి వెంకటేశ్వర్లు, వాలూరి దామోదర్, గడిపుడి రాజా, వెంకన్న, కొండబాల వెంకటేశ్వర్లు, కొప్పుల శ్రీను పాల్గొన్నారు.

కూసుమంచి (నేలకొండపల్లి), నవంబర్ 20: నేలకొండపల్లి మండల కేంద్రంలో 40 మంది ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే కందాళ నాయకత్వంలో వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కందాళ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, సీఎం కేసీఆర్ విధానాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ లీలా ప్రసాద్, మార్కెట్ చైర్మన్ నంబూరి శాంత, మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సర్పంచ్ రాయపుడి నవీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గిరిజనుల పక్షపాతి సీఎం కేసీఆర్

ఖమ్మం రూరల్, నవంబర్ 20: గిరిజనుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే కందాళ కూతురు దీప్తిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జాన్‌బాద్ తండాలో కందాళ విజయాన్ని కాంక్షిస్తూ ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. తొలుత తండాలో స్థానిక మహిళలు, నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం గడపగడపకూ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రవేశపెట్టబోయే పథకాలపై అవగాహన కల్పించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

### ఎమ్మెల్యే వాహనం తనిఖీ

కూసుమంచి(నేలకొండపల్లి), నవంబర్ 20: ఎన్నికల ప్రచారంలో భాగంగా నేలకొండపల్లి మండలం కొంగర, అప్పల నర్సింహాపురం గ్రామాల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు.

## ఎమ్మెల్యే కందాళ కు సంపూర్ణ మద్దతు

### బీఆర్ఎస్‌తోనే అనేక సమస్యలకు పరిష్కారం

### ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు

### సమావేశంలో సంఘం నేత పాలకుర్తి కృష్ణ



మాట్లాడుతున్న కూతాడి రాములు

ఖమ్మం రూరల్, నవంబర్ 20: పాలేరులో ఎరుకల కులస్తుల మద్దతు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థులకు ఇస్తున్నట్లు ఆ సంఘం రాష్ట అధ్యక్షుడు కూతాడి రాములు స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని బైపాస్‌రోడ్ లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా బాధ్యుడు పాలక్పర్తి కృష్ణతో కలిసి మాట్లాడారు. ఎరుకుల సాధక బాధకాలు తెలుసుకున్న సీఎం కేసీఆర్ పలు సమస్యలకు పరిష్కారం చూపించారని గుర్తు చేశారు. రాజధాని హైదరాబాద్‌లో ఎరుకుల కులస్తుల కోసం ఏకలవ్య భవనానికి ఎకరం స్థలం, భవన నిర్మాణానికి రూ. 5కోట్లు ఇచ్చిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. పందుల పెంపకం నిమిత్తం రూ.60 కోట్ల నిధులను విడుదల చేశారని గుర్తు చేశారు. పాలేరులో ఎక్కడ విన్నా, ఎవరిని మందలించినా మా పాలిట దయామయుడు కందాళ ఉపేందర్‌రెడ్డి అని బదులు ఇస్తున్నారన్నారు. ప్రజలు గుండెల్లో నిలువెత్తు గూడు కట్టుకున్న కందాళ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు. మాజీ ఎమ్మెల్యే కుర్రా సత్యనారాయణ, లోకిని రాజు, హెచ్‌ఎంటీ పోతయ్య., కూతాడి ముఖేష్, బీ ప్రభాకర్, పుట్టబంతి వెంకటరమణ, వెంకటరమణ, ఇట్టా నాగరాజు, అంగిడి ఉపేందర్, కండిల వెంకటేశ్వరు, ఉపేందర్, నర్సింహా, వెంకటేశ్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మళ్లీ 'కేసీఆర్' పాలనే..

### వేపకుంట్ల, చెరువుకొమ్ముతండా ప్రచారంలో పువ్వాడ అజయ్‌కుమార్



వేపకుంట్ల సభలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ

రఘునాథపాలెం, నవంబర్ 20: రాష్ట్రంలో మళ్లీ కేసీఆరే సీఎం అని బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి అజయ్‌కుమార్ అన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలంలోని వేపకుంట్ల, చెరువుకొమ్ముతండాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. నిత్యం ప్రజల్లో ఉంటూ అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల్లోనూ ఆదరించి గెలిపించాలని కోరారు. వ్యవసాయానికి 24 గంటలు ఉచిత కరెంటు ఇచ్చిన మహానేత సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా గ్రామ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని పాస్టర్ల ఆశీర్వచనాలు పొందారు. ఈ ఎన్నికల ప్రచారంలో అజయ్‌కుమార్ వెంట జడ్పీటీసీ మాళోతు ప్రియాంక, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ధారా శ్యాం, బానోతు మంగమ్మ, మాజీ జడ్పీటీసీ కుర్రా భాస్కర్ రావు, మండల పార్టీ అద్యక్షుడు అజ్మీరా వీరూనాయక్, వైస్ ఎంపీపీ గుత్తా రవి, ఎంపీటీసీ ఉప్పెర్ల వనజారాణి, బీఆర్ఎస్ నాయకులు ఉప్పెర్ల కొండల్‌రావు, కూరాకుల నాగేశ్వరరావు, బానోతు సురేశ్ పాల్గొన్నారు.

రఘునాథపాలెం, నవంబర్ 20: ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్ గెలుపుతోనే ఖమ్మం అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. పువ్వాడ ఉదయ్‌నగర్‌లో నాయకులు సయ్యద్ షఫీ, కాంపాటి రవి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. పాండురంగాపురంలో జరిగిన ప్రచారంలో నర్రా యల్లయ్య, కుర్రా మాధవరావు, చిలుమూరు కోటి, ఎండీ ఫయాజ్, మల్లేశం, రాజు, షేక్ మధార్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌కు మాల మహానాడు మద్దతు



అజయ్‌కు మద్దతు తెలుపుతున్న మాల మహానాడు సంఘు నాయకులు

ఖమ్మం, నవంబర్ 20: మంత్రి, ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్‌కు రాష్ట్ర మాల మహానాడు,మాల సంఘాల జేఏసీ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి మూడుసు జాకబ్ ప్రతాప్, దళిత నేత లింగాల రవికుమార్ ఆధ్వర్యంలో మాల మహానాడు, రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్, రాష్ట్ర జిల్లా నేతలు పువ్వాడ అజయ్‌కుమార్‌ను సోమవారం ఖమ్మంలో కలిసి బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్, ముడుసు జాకబ్, లింగాల రవికుమార్ బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతూ.. ఖమ్మం నియోజకవర్గంలో బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్న అజయ్‌కుమార్‌తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు నరసింహయ్య, గుడిమల్ల వినోద్, తొగర భాస్కర్, కాలంగి దేవదానం, కామా సంపత్, కొట్టే నాగేందర్, కొర్లపాటి రవి, కామ అనిత, స్వాతి పాల్గొన్నారు.